నమస్తే తెలంగాణ
మహబూబ్‌నగర్
నారాయణపేట
5 | మహబూబ్‌నగర్, శుక్రవారం 18 ఏప్రిల్ 2025 | MAHABUBNAGAR NARAYANPET

డబ్బాల తొలగింపునకు యత్నం

మానవపాడు బస్టాండ్ ఆవరణలో డబ్బాలను తొలగిస్తున్న అధికారులు

- మానవపాడులో అడ్డుకున్న చిరు వ్యాపారులు
- అద్దె చెల్లించడం లేదన్న ఆర్టీసీ అధికారులు
- పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన వ్యాపారులు

మానవపాడు, ఏప్రిల్ 17 : 20ఏండ్లుగా దుకాణాలు నడుపుకొంటున్నాం.. సడన్‌గా వచ్చి చిరువ్యాపారాలు చేసుకునే మా డబ్బాలు జేసీబీలతో తొలగించడం సరికాదని చిరు వ్యాపారులు వాపోయారు. మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో అద్దె చెల్లించడం లేదని పోలీసులు, జేసీబీ సహకారంతో రెండు డబ్బాలను తొలగించగా, విషయం తెలుసుకున్న వ్యాపారులు ఘటనా స్థలానికి చేరుకొని అడ్డుకున్నారు. 20 ఏండ్లుగా డబ్బాలను ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు సాగిస్తున్నామని, ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఇష్టానుసారంగా డబ్బాలు తొలగిస్తామంటే సహించేది లేదన్నారు. 10 మంది వరకు డీడీలు కట్టామని, అనుమతులు తీసుకున్న డబ్బాలను తొలగించడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. దీంతో అధికారులు, వ్యాపారులను పోలీసులు పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి మాట్లాడారు. ఇందుకు వ్యాపారులు మాట్లాడుతూ తాము అద్దె చెల్లించడానికి సిద్ధంగా ఉన్నామని, స్థలం కేటాయించాలన్నారు. ఇందుకు కొద్ది రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. కాగా, ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా మా డబ్బాలను ధ్వంసం చేశారని నాగరాజు, కిషన్ ఆర్టీసీ అధికారులపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ధ్వంసం చేసిన డబ్బాలకు ఆర్టీసీ అధికారులు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఆర్టీసీ అధికారులతో వ్యాపారుల వాగ్వాదం

బోయలగూడెంలో హనుమంతుకు స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు, పార్టీ శ్రేణులు

ఓరుగల్లు గులాబీమయం కావాలి

- బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలాలి
- బీఆర్‌ఎస్ గద్వాల నియోజకవర్గ నాయకుడు బాసు హనుమంతు నాయుడు

గట్టు, ఏప్రిల్ 17 : ఈనెల 27న వరంగల్‌లోని ఎల్కతుర్తిలో నిర్వహించే బీఆర్‌ఎస్ రజతోత్సవ సభకు నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివావాలని గద్వాల నియోజకవర్గ నేత బాసు హనుమంతు కోరారు. మండలంలోని బోయలగూడెంలో ప్రత్యేక సమావేశాన్ని గురువారం నిర్వహించారు. అంతకుముందు గ్రామంలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో హనుమంతు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా కేసీఆర్ పార్టీని స్థాపించి 25ఏండ్లు కావొస్తున్న సందర్భంగా వరంగల్‌లో రజతోత్సవ సభ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి గ్రామంలో బీఆర్‌ఎస్ జెండాను ఎగరవేసి సభకు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం చైతన్య రథానికి పూజలు చేశారు. సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులు బస్వరాజు, చక్రధర్‌రావు, రాజు, జయసింహారెడ్డి, మోనేశ్, రాము నాయుడు, శేఖర్ నాయుడు, వెంకటేశ్ నాయుడు, గోపాల్, రాజు నాయుడు, శ్రీరాములు, తిరుమలేశ్, వీరేశ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

చైతన్య రథానికి పూజలు నిర్వహిస్తున్న మాజీ జెడ్పీటీసీ బాసు శ్యామల, బాసు హనుమంతు నాయుడు

అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటైన అలంపూర్ జోగుళాంబ ఆలయాల్లో భారీగా అక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. భక్తులు ఇచ్చే కానుకలు, విరాళాలు, ఆలయ నిధులను లెక్కాపత్రం లేకుండా అప్పనంగా ఖర్చు పెడుతున్నారన్న వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. జోగుళాంబ సముదాయాల్లో కొన్నేండ్లుగా తిష్ట వేసిన పూజారులు, అధికారులు, సిబ్బంది కుమ్మక్కై రూ.కోట్లు దండుకుంటున్నారని భక్తులు ఆరోపిస్తున్నారు. మరో వైపు కనీస సౌకర్యాలు కూడా కల్పించకుండా భక్తులను నిలువు దోపిడీ చేస్తున్నారు. జోగుళాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయ ప్రధాన పూజారిపై వచ్చిన ఆరోపణలపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోలేదు. ఈ క్రమంలోనే ఆలయంలో జరుగుతున్న అవినీతి ఒక్కొక్కటిగా బయటపడుతుండడంతో ఈ గోల్‌మాల్ వ్యవహారంలో అందరూ భాగస్వాములే అన్న పుకార్లు వినిపిస్తున్నాయి. ఆలయ ప్రతిష్ఠకు భంగం కలుగుతున్నా పాలకమండలి పట్టించుకోవడం లేదు. ఆలయంపై కనీస అవగాహన లేని వ్యక్తులను పాలకమండలిలో స్థానం కల్పించడంలో ఇక్కడి అర్చకులు ప్రధాన పాత్ర పోషిస్తున్నట్లు తెలుస్తోంది. ఫలితంగా పాలకమండలి కూడా ఈ అవినీతి, అక్రమాల్లో భాగస్వామ్యం ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

– మహబూబ్‌నగర్ (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/ అలంపూర్, ఏప్రిల్ 17

చెప్పిందే మంత్రం
ఇచ్చిందే తీర్థం

అలంపూర్ ఆలయాల్లో గోల్‌మాల్ !

- దాతలు ఇచ్చిన విరాళాలు స్వాహా?
- జోగుళాంబ క్షేత్రంలో కైంకర్యాలు పక్కదారి
- ప్రతిష్ఠకు భంగం కలుగుతున్నా పట్టింపు కరువు
- ఉత్సవ కమిటీగా మారిన పాలక మండలి
- విచారణ జరుగుతున్నా చర్యలు శూన్యం

జోగుళాంబ గద్వాల జిల్లా అలంపూర్ మండలంలోని జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలు దేశవ్యాప్తంగా ప్రసిద్ధిచెందాయి. 2005లో జోగుళాంబ ఆలయం పునఃప్రతిష్ఠాపన తర్వాత క్షేత్రం దిన దినాభివృద్ధి చెందుతూ వచ్చింది. క్రమంగా దేవాదాయ, ధర్మాదాయ శాఖ క్షేత్రంపై దృష్టిసారించకపోవడంతో క్షేత్రంలో అనుకున్న స్థాయిలో అభివృద్ధి జరగకపోగా, అవినీతి రాజ్యమేలుతూ వస్తున్నది. ఆలయంలో చాలా కాలంగా తిష్టవేసిన ఆలయ సిబ్బంది ఆడిందే ఆట, పాడిందే పాట, చెప్పిందే మంత్రం, ఇచ్చిందే తీర్థం అన్న చందంగా మారిపోయింది. ఏడాదికి రూ.కోట్లల్లో ఆదాయం ఉన్న టువంటి ఈ ఆలయానికి ఐఏఎస్ క్యాడర్ ఈవోను నియమించాల్సిన ఉన్నా, దేవాదాయ శాఖ మిగతా ఆలయాల మాదిరి కిందిస్థాయి సిబ్బందిని ఇక్కడ నియమిస్తున్నది. ఏడాదికో సారి మారే పాలక మండలి సభ్యులకు అవగాహన లేక పోవడంతో ప్రశ్నించలేకపోతున్నారు. ఇదే అదనుగా భావించి అర్చకులు, ఆలయ సిబ్బంది అక్రమాలకు తెరలేపారు.

అతిథిగృహానికి రూ.30లక్షలు ఖర్చు..

ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి దేవాదాయ శాఖ మంత్రి జేసీ దివాకర్‌రెడ్డి హయాంలో అలంపూర్ క్షేత్రంలో యాత్రికుల సౌకర్యార్థం వసతిగృహం ఏర్పాటు చేశారు. అయితే వసతిగృహంలో 10 గదులు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ఈ వసతి గృహాల్లో సౌకర్యాలు అంతంత మాత్రమే ఉన్నప్పటికీ, సుమారు రూ.30లక్షలు ఖర్చు చేసినట్లు రికార్డులు సృష్టించి నొక్కేశారు. అంతేకాకుండా భక్తులు ఇచ్చే విరాళాలకు సంబంధించి లెక్కాపత్రం లేకపోగా, ఒరిజనల్ బుక్కులను తోడు డూప్లికేట్ బుక్కులు వాడుతూ పెద్ద మొత్తంలో స్వాహా చేస్తున్నారు.

ఇంట్లో వస్తువులకు ఆలయంలో బిల్లులు..

జోగుళాంబ ఆలయంలో అవినీతి పరాకాష్ఠకు చేరుకున్నది. ఆలయాల్లో పనిచేసే అధికారులు కొందరు గృహోపకరణాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు ఖరీదు చేసి ఆ ఖర్చులు ఆలయ లెక్కల్లో జమ చేసుకుంటున్న ఆరోపణలున్నాయి. ఆలయంలోని రికార్డులు పరిశీలిస్తే అన్నీ బయటపడే అవకాశమున్నది. అంతేకాకుండా జోగుళాంబ అమ్మవారికి, బాల బ్రహ్మేశ్వర స్వామికి మొక్కుబడుల కింద ఖరీదైన బంగారంతో చేసిన వస్తువులు సమర్పించుకుంటున్నారు. వీటిని కూడా మాయం చేసినట్లు తెలుస్తోంది. దాతలు ఇచ్చిన వస్తువులకు లెక్కలు లేకపోవడం ఈ అనుమానాలకు బలం చేకూరుతున్నది. ఆలయంలో ఉత్సవ విగ్రహాలతోపాటు గర్భాలయంలో ఉండే విగ్రహాలకు వాడుతున్న కాలం చెల్లిన వస్తువులు కనుమరుగవుతున్నాయి.

టెండర్ల సొమ్ముకే టెండర్..

జోగుళాంబ ఆలయానికి ప్రతి యేటా లక్షల సంఖ్యలో భక్తులు హాజరవుతుంటారు. భక్తులకు అందుబాటులో ఉండేందుకు టెంకాయలు, పూజా సామగ్రి, పార్కింగ్ కోసం యేటా టెండర్లు నిర్వహించిన సొమ్ము కూడా స్వాహా అవుతున్నది. టెండర్‌దారులతో కొంచెం కట్టించుకొని మిగతాది ఆలయ సిబ్బంది నొక్కుతున్నట్లు విమర్శలు వస్తున్నాయి. చాలా మంది టెండరు బాపతు సొమ్ము జమ చేయకుండా బకాయి ఉన్నారనే ఆరోపణలున్నాయి. అమ్మవారికి భక్తులు ఇష్టంగా సమర్పించుకున్న చీరలను ఆలయం తరపున వేలం వేస్తారు. ఈ వేలం టెండర్ ప్రైవేట్ ఏజెన్సీకి ఇచ్చే ముందే సుమారు 10వేల విలువైన చీరలు మాయమయ్యాయి. వీటి విలువ సుమారు రూ.30లక్షల వరకు ఉంటుందని అంచనా. ఆలయానికి ప్రముఖులు వచ్చినప్పుడు వారికి ఎర్ర తివాచీలు పరిచి ప్రత్యేక దర్శనాలు చేయించి విపరీతంగా ఖర్చు చేస్తున్నారు. దీంతో ఆలయంలో జరిగే వ్యవహారాలపై దృష్టి సారించడం లేదని తెలుస్తున్నది. అర్చకులు ఆలయ సిబ్బంది అంతా కుమ్మక్కు కావడంతో పాటు ఏండ్ల తరబడి తిష్టవేసిన వారి వల్లే జోగుళాంబ అమ్మవారికి అపఖ్యాతి కలుగుతుందని భక్తులు అంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి జోగులాంబ ఆలయంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

ఆరోపణలు అవాస్తవం..

అలంపూర్ జోగుళాంబ ఆలయంలో అక్రమాలు జరిగాయని వస్తున్న ఆరోపణలు అవాస్తవం. ఎటువంటి పొరపాట్లు జరగలేదు. గిట్టనివారు ఉద్దేశ పూర్వకంగా ఇలా చేస్తున్నారు. ఆలయంలో అన్నీ నిబంధనల ప్రకారం, సవ్యంగానే జరుగుతున్నాయి. ప్రోటోకాల్ ప్రకారం వీఐపీలకు ప్రాధాన్యత ఇస్తున్నాం.

- పురేందర్ కుమార్, ఆలయ ఈవో, జోగుళాంబ, బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయం

సమ్మర్ స్విమ్

కోడేరు, ఏప్రిల్ 17 : వేసవి తాపం అధికంగా ఉండడంతో గ్రామాల్లోని చిన్నారులు ఈతతో సేద తీరుతున్నారు. బావులు, ఎంజీకేఎల్ఐ కాల్వల్లో స్విమ్ చేస్తున్నారు. కోడేరు మండలంలోని ఓ వ్యవసాయ బావిలో నిత్యం 20 మంది వరకు ఈత కొడుతున్నారు. మరికొందరు కొత్తగా ఈత నేర్చుకొంటున్నారు.

కోడేరు శివారులోని బావిలో ఈత కొడుతున్న బాలలు

రోడ్డుపై మొసలి కలకలం

- బంధించిన హిందూపూర్‌వాసులు
- ఫారెస్ట్ అధికారులకు అప్పగింత

హిందూపూర్ శివారులో రోడ్డుపై గాయపడిన మొసలి

మాగనూరు/కృష్ణ, ఏప్రిల్ 17 : అర్ధరాత్రి రోడ్డుపై మొసలి కలకలం రేపిన ఘటన కృష్ణ మండలం హిందూపూర్ గ్రామ శివారులో చోటుచేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం.. హిందూపూర్ గ్రామ శివారులో బుధవారం అర్ధరాత్రి రోడ్డుపై మొసలి వెళ్తుండగా స్థానికులు గమనించారు. కాగా, అప్పటికే మొసలి పైనుంచి గుర్తుతెలియని వాహనం వెళ్లడంతో గాయాలయ్యాయి. గ్రామస్తులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఏఎస్సై సురేందర్ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని మొసలిని చెట్టుకొమ్మకు కట్టేసి ఫారెస్ట్ అధికారులకు సమాచారమిచ్చారు. దీంతో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ గురువారం ఉదయం 10గంటలకు వచ్చి మొసలిని కృష్ణానదిలో వదిలారు. ఈ సందర్భంగా సెక్షన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కృష్ణానది సమీపంలో ఉండడం, చెరువుల వద్ద రోడ్డు పక్కన మాంసం వ్యర్థాలను పడవేయడం వల్ల వాటి కోసం మొసళ్లు, ఇతర అడవి జంతువులు జనసంచారంలోకి వస్తున్నట్లు తెలిపారు. మాంసం వ్యర్థాలను చెరువుల్లో పారవేయొద్దని సూచించారు.

సీఎంఆర్ దందా

- ప్రభుత్వానికి బియ్యం ఇవ్వడంలో మిల్లర్ల జాప్యం
- బ్యాంక్ గ్యారెంటీలు ఇవ్వని వారికి ధాన్యం కేటాయింపు
- అధికారుల సహకారంతో దోపిడీ
- వానకాలం బియ్యానికే దిక్కులేదు
- యాసంగి ధాన్యం కేటాయింపుపై మిల్లర్ల ప్రయత్నాలు
- సివిల్ సప్లయి అధికారుల రూటే సపరేట్

గద్వాల, ఏప్రిల్ 17 : జోగుళాంబ గద్వాల జిల్లాలో సీఎంఆర్ పేరిట కొందరు మిల్లర్లు అక్రమ దందాకు పాల్పడుతున్నా అధికారులు తమకు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం రూ.కోట్ల విలువ చేసే ధాన్యాన్ని మిల్లర్లకు కేటాయించి మరఆడించి ఇవ్వాలని సూచిస్తే ప్రభుత్వానికి బియ్యం ఇవ్వడంలో మిల్లర్లు జాప్యం చేస్తున్నా ఎవరూ అడిగే దిక్కు లేదు. దీంతో కొందరు సివిల్ సప్లయ్ అధికారుల సాయంతో రూ.కోట్ల విలువ చేసే ధాన్యాన్ని మిల్లర్లు బయటకు అమ్ముకొని ప్రభుత్వానికి అందాల్సిన బియ్యాన్ని ఎగ్గొడుతున్నారు. వానకాలం సీజన్ నుంచి బ్యాంక్ గ్యారెంటీలు ఇచ్చిన మిల్లులకే ధాన్యం కేటాయించాలని ప్రభుత్వం తోపాటు, మంత్రి, సివిల్ సప్లయ్ కమిషనర్ ఆదేశించినా ఇక్కడి అధికారులకు అవేవీ పట్టనట్లుగా 37మిల్లులకు ధాన్యం కేటాయించారు. ఇందులో కేవలం ఐదుగురు మిల్లర్లు మాత్రమే బ్యాంక్ గ్యారెంటీలు ఇచ్చారంటే ఇక్కడి అధికారులు మిల్లర్లకు ఎంతగా సహకరిస్తున్నారో అర్థమవుతున్నది. అధికారులు ఒత్తిడి చేసిన సమయంలో మిల్లర్లు డీలర్ల వద్ద పీడీఎస్ బియ్యాన్ని మిల్లర్లు కొనుగోలు చేసి దానిని రీసైక్లింగ్ చేసి తిరిగి ప్రభుత్వానికి ఇస్తున్నారు. ఇది తెలిసిన అధికారులు మిల్లర్లు ఇచ్చే అమ్యామ్యాలకు ఆశపడి వాటిని పాస్ చేస్తున్నారు. ఇప్పటికీ వానకాలానికి సంబంధించి బియ్యాన్ని ప్రభుత్వానికి ఇవ్వడం లేదంటే ఇక్కడి అధికారులు మిల్లర్లను ఏమాత్రం వెనుకేసుకొస్తున్నారో అర్థమవుతున్నది. 2021–22 యాసంగికి సంబంధించి రూ.20కోట్లపైగా విలువైన ధాన్యాన్ని రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి ఇవ్వకుండా దోచేయడం సంచలనంగా మారింది. దీనిపై విచారణ చేసి నివేదిక ఇవ్వాలని మంత్రి జూపల్లి అధికారులకు ఆదేశించినా ఇప్పటి వరకు ఆ విచారణ అతీగతి లేకపోవడంతో మిల్లర్లు ఆడిందే ఆట పాడిందే పాటగా కొనసాగుతున్నది. మిల్లర్లు 2023–24, 2024, 2025 ఏడాది యాసంగి, వానకాలం సంబంధించి ప్రభుత్వం నుంచి ధాన్యాన్ని తీసుకున్నా ప్రభుత్వానికి బియ్యం ఇవ్వడంలో మిల్లర్లు జాప్యం చేస్తున్నారు. వీటన్నింటిపై రాష్ట్రస్థాయి విజిలెన్స్ అధికారులు జిల్లాలోని అన్ని మిల్లులపై దాడులు నిర్వహిస్తేతప్పా అసలు నిజాలు బయట పడే అవకాశం లేదు.

2024-2025 వానకాలం సీజన్‌లో..

2024–2025 వానకాలానికి సంబంధించి ప్రభుత్వం మిల్లర్లకు 96,618 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం మిల్లర్లకు కేటాయించింది. వారు ప్రభుత్వానికి 60,420 మెట్రిక్ టన్నుల బియ్యం అందజేయాలి. ప్రస్తుతం యాసంగి కొనుగోళ్లు ఈనెల మూడోవారంలో అధికారులు ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే వానకాలానికి సంబంధించిన బియ్యం ఇప్పటి వరకు మిల్లర్లు పూర్తిస్థాయిలో ప్రభుత్వానికి ఇవ్వలేదు. 60,420 మెట్రిక్ టన్నుల బియ్యం మిల్లర్లు ప్రభుత్వానికి ఇవ్వాల్సి ఉండగా ఇప్పటి వరకు 26,724.385 మెట్రిక్ టన్నుల బియ్యం మాత్రమే ఇచ్చారు. ఇంకా 34,294.628 మెట్రిక్ టన్నుల బియ్యం మిల్లర్లు ప్రభుత్వానికి ఇవ్వాల్సి ఉన్నది. సరాసరి 43.80శాతం బియ్యాన్ని మిల్లర్లు ప్రభుత్వానికి అందజేసినట్లు వారు ఇచ్చిన నివేదిక ద్వారా తెలిసింది. గత నెలలో గడువు ముగిసినా అధికారులు మళ్లీ గడువు పెంచారు. ఆ గడువులోగా మిల్లర్లు బియ్యం ప్రభుత్వానికి ఇస్తారన్నా నమ్మకం కూడా లేదు. ప్రస్తుతం ఈనెల చివరి వారంలో యాసంగిలో రైతుల నుంచి ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు కేటాయించడానికి పౌరసరఫరాల శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నట్లు తెలిసింది. వానకాలానికి సంబంధించిన బియ్యం పూర్తి స్థాయిలో ప్రభుత్వానికి చెల్లించిన తర్వాతే ధాన్యం కేటాయిస్తే మంచిదనే భావన ప్రజల నుంచి వ్యక్తమవుతున్నది. వానకాలానికి సంబంధించిన బియ్యం మిల్లర్లు ఇంకా ఇవ్వాల్సి ఉంది కాని ఇక్కడి సివిల్ సప్లయ్‌శాఖ అధికారులకు అవేవీపట్టనట్లు వ్యవహరిస్తున్నారు.

తక్కువ శాతం ధాన్యం ఇచ్చిన మిల్లులు..

2024–2025 వానకాలానికి సంబంధించి జిల్లాలో 37మిల్లులకు 96,618.800 మెట్రిక్ టన్నుల ధాన్యం కేటాయించారు. మిల్లర్లు ప్రభుత్వానికి 60,420.788 మెట్రిక్ టన్నుల బియ్యం ఇవ్వాల్సి ఉంది. అయితే ఇప్పటి వరకు కేవలం 26,724.385 మెట్రిక్ టన్నుల బియ్యం మాత్రమే మిల్లర్లు ప్రభుత్వానికి అందజేశారు. అధికారుల లెక్కల ప్రకారం 43.80శాతం బియ్యాన్ని మాత్రమే మిల్లర్లు ప్రభుత్వానికి ఇచ్చారు. ఇంకా 34,294.628 మెట్రిక్ టన్నుల బియ్యం మిల్లర్లు ప్రభుత్వానికి ఇవ్వాల్సి ఉంది. అయితే కొన్ని మిల్లులు మినహాయిస్తే ఎక్కువ భాగం మిల్లర్లు వారు తీసుకున్న ధాన్యంలో సగభాగం మిల్లర్లు బియ్యం ప్రభుత్వానికి ఇవ్వలేదు. మరి కొంతమంది మిల్లర్లు కనీసం 15శాతం ధాన్యం కూడా ప్రభుత్వానికి ఇవ్వలేదు. అయినప్పటికీ యాసంగిలో కొనుగోలు చేసిన వడ్లను తిరిగి మిల్లర్లకు కేటాయించడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు. జోగుళాంబ రైస్ మిల్లు వారు 1,844మెట్రిక్ టన్నుల బియ్యం ప్రభుత్వానికి అందజేయాల్సి ఉండగా, ఇప్పటి వరకు కేవలం 289మెట్రిక్ టన్నుల బియ్యం ఇవ్వగా, ఇంకా 1,572 మెట్రిక్ టన్నుల బియ్యం ఇవ్వాల్సి ఉన్నది. ఈ మిల్లు యజమాని కేవలం 15.56శాతం బియ్యం మాత్రమే ప్రభుత్వానికి అందజేశారు. కమ్మిడి స్వామి రైస్ మిల్ యజమాని ప్రభుత్వానికి 3,563 మెట్రిక్ టన్నుల బియ్యం అందజేయాల్సి ఉండగా, కేవలం 260 మెట్రిక్ టన్నుల బియ్యం మాత్రమే అందజేశారు. కేవలం 7.23శాతం బియ్యం ప్రభుత్వానికి అందజేశారు. శ్రీకృష్ణ ఇండస్ట్రీ 870 మెట్రిక్ టన్నుల ధాన్యం ఇవ్వాల్సి ఉండగా ఇప్పటి వరకు కేవలం115 మెట్రిక్ టన్నులు అంటే కేవలం 13.15శాతం బియ్యం మాత్రమే అందజేశారు. శ్రీరామ రైస్ మిల్ 957 మెట్రిక్ టన్నుల ధాన్యం ఇవ్వాల్సి ఉండగా ఇప్పటి వరకు కేవలం144 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే అంటే 14.97శాతం బియ్యం మాత్రమే ఇచ్చారు. మహాలక్ష్మి రైస్ ఇండస్ట్రీ 2066 మెట్రిక్ టన్నుల బియ్యం ప్రభుత్వానికి అందజేయాల్సి ఉండగా, ఇప్పటి వరకు 318.590 మెట్రిక్ టన్నుల బియ్యం అంటే 15.27శాతం మాత్రమే అందజేశారు. వీటితో పాటు వెంకటరమణ రైస్ మిల్లు 21.80 , శ్రీశ్రీనివాస ఇండస్ట్రీ27శాతం, ఈశ్వర్ రైస్ మిల్లు 29 శాతం మాత్రమే ప్రభుత్వానికి బియ్యం సరఫరా చేశారు. భాను ట్రేడర్స్ 30శాతం, శివ విజయ రాయ రైస్ మిల్లు 33శాతం, మణికంఠ ఇండస్ట్రీ 35శాతం మాత్రమే అందజేశారు. ఇలా సగ శాతమే మిల్లులు ప్రభుత్వానికి ధాన్యం ఇవ్వడంలో నిర్లక్ష్యం వహిస్తున్నా సివిల్ సప్లయ్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఇంటి వద్ద నుంచే చీకటి వ్యాపారం..

జోగుళాంబ గద్వాల జిల్లాలో విధులు నిర్వర్తించే ఇద్దరు సివిల్ సప్లయ్ జిల్లా అధికారుల రూటే సపరేట్‌గా ఉంది. వారు కార్యాలయాల్లో కాకుండా వారు నివాసం ఉంటున్న ఇంటి వద్దకు మిల్లర్లను పిలిపించుకొని చీకటి వ్యాపారాలు నడుపుతున్నట్లు తెలిసింది. ఆ ఇద్దరు అధికారులు ఎప్పుడు కార్యాలయంలో ఉండకుండా మిల్లర్లతో చెట్టాపట్టాల్ వేసుకొని తిరుగుతున్నారనేది నగ్న సత్యం. ఆ ఇద్దరు అధికారులు ఏ సమాచారం అడిగినా దాటవేసే ప్రయత్నం చేస్తున్నారు. ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయరు, కార్యాలయానికి వెళితే అక్కడ ఉండరూ అంతా ఆరు బయటే వారు వ్యవహారాలు కొనసాగుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. కొంత మంది మిల్లర్లను అండగా ఉంచుకొని అక్రమ వ్యవహారాలు కొనసాగుతున్నట్లు తెలిసింది. ఆ మిల్లర్లు చెప్పిందే వేదం. వారు ఏ మిల్లుకు ఎంత ధాన్యం కేటాయించమంటే అంతే ధాన్యం ఆ ఇద్దరు అధికారులు కేటాయిస్తారు. కొంత మంది మిల్లర్ల చేతిలో అధికారులు కీలుబొమ్మలై ప్రభుత్వాన్ని నిండా ముంచుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మిల్లర్లపై పూర్తి స్థాయిలో విజిలెన్స్ అధికారులతో తనిఖీలు చేయిస్తే అసలు నిజాలు బయట పడే అవకాశం ఉన్నది. ఆ దిశగా ఉన్నతాధికారులు కృషి చేయాల్సిన అవసరం ఉంది.

హరితం

ఆహ్లాదాన్నిచ్చే మొక్కలపై గొడ్డలివేటు

గోపాల్‌పేట, ఏప్రిల్ 17 : కేసీఆర్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా హరిత హారం కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో భాగంగా రూ.లక్షలు ఖర్చు చేసి ప్రతి ఏడాది మొక్కలు నాటించింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో వాటి సంరక్షణపై నీలినీడలు కమ్ముకున్నాయి. నేడు పెద్దగా అయిన ఆహ్లాదాన్నిస్తున్న చెట్లపై గొడ్డలివేటు పడుతున్నది. కరెంట్ వైర్లకు అడ్డొస్తున్నాయని వనపర్తి జిల్లా పొల్కెప హాడ్‌లో చెట్లను కొట్టేశారు. ఇలా ఏదో ఒక సాకుతో అక్కడక్కడ చెట్లను యథేచ్ఛగా నరుకుతున్నా అడిగే నాథుడే కరువయ్యాడు. అసలు నాటుడెం దుకు.. నరుకుడెందుకు? అని ప్రజలు చర్చించుకుంటున్నారు.